జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 5 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతుల

మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి) బంజారాహిల్స్ లో మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు





### మూసి పరివాహక ప్రాంత ప్రజల

# ప్రభుత్వం ఉండాలి

- జలమండలి,రెవెన్యూ అధికారులు
- జంట జలాశయాలకు మరోసారి వరద హిమాయత్ సాగర్, గండిపేట
- జలాశయాల నుండి నీటి విడుదల
- గండిపేట జలాశయం నుండి 6 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల
- జలాశయానికి 500 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో 2028 క్యూసెక్కులు
- హిమాయత్ సాగర్ జలాశయం నుండి 2 గేట్లు,3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి
-విడుదలజలాశయానికి 400 క్యూసెక్కులు ఇన్ఫ్లో రాగా, అవుట్ ఫ్లో 2000 క్యూసెక్కులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) మూసి పరివాహక ప్రాంత ప్రజల ప్రభుత్వం ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.గండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 ఫీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789.40కి చేరింది దీంతో గండిపేట జలాశయం 6 గేట్లను, 3 ఫీట్ల మీద పైకి ఎత్తి 2028 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763 ఫీట్లు,



వివరాలు 4లో..

## అక్రమ గంజాయి తరలింపు.. ఇద్దరు అరెస్ట్

తనిఖీలో 8.400 కిలోల గంజాయి స్వాధీనం
ఒడిశా నుంచి హైదరాబాద్ కు గంజాయి తరంలిప్తు
క్లూస్ టీం సమక్షంలో గంజాయి స్వాధీనం, సీజ్
గున్గల్ బస్టాప్ వద్ద పోలీసులచే పట్టుబడ్డ వ్యక్తులు
వివరాలు వెల్లడించిన సిఐ నందీశ్వర్ రెడ్డి



3లో..

## ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

- పనులు పూర్తి చేయకుంటే తిరుగుబాటు తప్పదు
- హరీష్ రావు



వివరాలు2లో..

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే.రవి నాయక్



**మహేశ్వరం, అక్టోబర్ 04,(ప్రజా జ్యోతి)** దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే.రవి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హర్షగూడ మాజీ ఉప సర్పంచ్ జే.రవి నాయక్,మాజీ వార్డు సభ్యులు జే.రాజు నాయక్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్,రాజు నాయక్, ఆర్.రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్బంగా అమ్మవారికి పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 04,(ప్రజా జ్యోతి)** దసరా పండుగ ను పురస్కరించుకుని మీర్ పేట్ ముద్దుబిడ్డ హైదరాబాద్ మాజీ మేయర్ , మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి గ్రామంలోని బురుజు దగ్గర అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. మీర్ పేట్ నర్మదా కాశీ విశ్వనాథ ఆలయంలో రావణ సంవరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరితో పాటు మీర్ పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తీగల విక్రం రెడ్డి,తీగల నితీష్ రెడ్డి, తీగల క్రాంతి కిరణ్ రెడ్డి, పాండు గౌడ్ మాజీ సర్పంచ్,కీసర శ్రీనివాస్, తీగల సాయి కిరణ్ రెడ్డి , మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పోటీ

### -సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య



**రాజేంద్రనగర్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసివచ్చే లౌకిక ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పోటీ చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య తెలిపారు.శనివారం సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని ఓ హెూటల్లో పల్నాటి యాదయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి ఎన్నికలలో కలిసివచ్చే ప్రజాస్వామ్య లౌకిక పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేయాలని మతతత్వ శక్తులను ఓడించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాలలో సిపిఐ కార్యకర్తలు ప్రజా సమస్యల మీద పోరాడుతూనే ప్రజలకు చేరువ కావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మత తత్వ రాజకీయ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతా లు, రామస్వామి, ఓరుగంటి యాదయ్య, బుద్ధుల జంగయ్య, రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను, సత్యనారాయణ,రియాజ్, యాదగిరి, నీలమ్మ, మండల కార్యదర్శులు భారతరాజు, నరసింహ,నరసింహ రెడ్డి, మల్లేష్, నర్రగిరి, సత్తిరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, నరసింహ,రాజు, సురేష్, బాలయ్య, కాటంరాజు, జిల్లా సమితి సభ్యులు చందు యాదవ్, దత్తు నాయక్, మక్బుల్, మంజుల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ వేసిన గొంగడి అక్కడే

### - పనులు పూర్తి చేయకుంటే తిరుగుబాటు తప్పదు
### - మాజీ మంత్రి హరీష్ రావు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు .హరీష్ రావు స్థానిక ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి గార్లచే కలిసి కొత్తపేట నందు నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్ నందు పర్యటించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల తప్పుడు చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతున్నది అని అన్నారు .రేవంత్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా కేసీఆర్ ప్రారంభించిన టీమ్స్ ఆసుపత్రుల పనులు పూర్తి చేయడం లేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.మీ రాజకీయాల కోసం ఆసుపత్రుల నిర్మాణం ఆపొద్దు.వరంగల్ హెల్త్ సిటీ,హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేదంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని రేవంత్ రెడ్డి ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ముఖ్యమంత్రి పుణ్యమా అని బస్తీ దవాఖానలో పని చేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులు,ఉద్యోగులకు ఆరు నెలల నుంచి జీతాలు లేవు.కేసీఆర్ ప్రారంభించిన బస్తీ దవాఖానలు మూతపడాలన్నదే రేవంత్ లక్ష్యమా అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మరియు నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు ,సీనియర్ టిఆర్ఎస్ నాయకులు,ఉద్యమకారులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ సభ్యులు,మహిళలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేసింది చెప్పండి చేయాల్సింది వివరించండి

### - కాంగ్రెస్ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయండి
### - మహేశ్వరం నియోజకవర్గం నేతలతో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 04,(ప్రజా జ్యోతి)** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయలేని చేయని ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో అందిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం, కందుకూరు మండల నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఏకకాలంలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందిస్తున్నామని అన్నారు.ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారనుందని ప్రతీ ఓటర్ కు వివరించాలని కిచ్చెన్న సూచించారు. గతంలో లేని భూముల ధరలు, అందరికి ఉపాధి, ఉద్యోగ



అవకాశాలు రానున్నాయని తెలిపారు.కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చెప్పండి. ఇంకా చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని ప్రజలకు వివరించాలని నాయకులకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల కో-ఆర్డినేటర్లు, ఇన్చార్జులు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# స్టాన్‌ఫోర్డ్ ఎల్సెవియర్-25 వరల్డ్ టాప్ శాస్త్రవేత్తల జాబితా విడుదల

### -కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన 20 మంది ప్రొఫెసర్లకు స్థానం



**హైదరాబాద్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :** విజయవాడ హైదరాబాద్ క్యాంపస్‌లకు చెందిన 20 మంది అధ్యాపకులు అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సెవియర్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్నారని కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్.కొణేరూ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ఉల్లేఖన ప్రమాణాల ఆధారంగా లభించిన ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు దేశంలో ప్రముఖ రీసెర్చ్ ఆధారిత విశ్వ విద్యాలయంగా ఎదుగుతున్న కేఎల్ యూనివర్సిటీ ప్రయాణంలో మరో కీలకమైన మైలురాయని అన్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డా.బి.టి.పి. మాధవ్, డా.అహమ్మద్, డా.సంతోష్, డా.అతుల్ కుమార్, డా.సందీప్ స్వర్ణకర్, డా.సంతోష్ కుమార్, డా.డి.వెంకట రత్నం, డా.యేసుదాసు గ్లోబల్ స్థాయిలో యాంటెన్నాలు, కమ్యూనికేషన్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్ రంగాల్లో చేసిన ఆధునిక పరిశోధనలతో గుర్తింపు పొందారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి డా.గంధర్వ సైన్, డా.బి.ఉషారాణి, సీఎస్ఈ(హానర్స్) విభాగం నుండి డా.అర్పిత్ జైన్ జాబితాలో నిలిచారని తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో డా.బి.నాగేశ్వరరావు, డా.ప్రియరంజన్ శర్మ, డా.అతుల్ భట్టడ్ డిజైన్, మాన్యుఫాక్చరింగ్, మెటీరియల్స్ ఇంజనీరింగ్ రంగాల్లో చేసిన పరిశోధనలకు గుర్తింపు పొందారని చెప్పారు. బయో టెక్నాలజీ విభాగంలో డా.ఎం.జనకిరామయ్య, డా.రాగిణి సింగ్ మాలిక్యులర్ బయాలజీ, అప్లైడ్ బయోటెక్నాలజీ రంగాల్లో చేసిన కృషికి ప్రపంచ జాబితాలో చోటు సంపాదించారని తెలిపారు. భౌతిక శాస్త్రం విభాగం నుండి డా.ఎస్.శన్ముగన్, డా.మహముదా, డా.జె.రహ్మాన్, అలాగే గణిత శాస్త్రం విభాగం నుండి కేఎల్ హెచ్ బచుపల్లి క్యాంపస్‌కు చెందిన డా.సీతి ఆర్ రెడ్డి శేఖర్ జాబితాలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు భరతనాట్యాలు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామములో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువును రాగిణి ఇయర్,రక్షిత రఘునాధన్ శిష్య బృందం అమ్రితా,అనన్య,వైశిష్ట్య అనన్య అనూప్ శతాక్షి,అనివార్ధి,నక్షత్ర లు తమ ప్రదర్శనలో మల్లారి, తోదయమంగళం, పుష్పాంజలి,అలరిపు, నటేశకౌతం ,రామనవరస , సాధించని,అలరులు కురియగా,సరస్వతి,భో శంభో,దశావతరం, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# అక్రమ గంజాయి తరలింపు.. ఇద్దరు అరెస్ట్

**తనిఖీలో 8.400 కిలోల గంజాయి స్వాధీనం**
**ఒడిశా నుంచి హైదరాబాద్ కు గంజాయి తరంలిపు**
**క్లూస్ టీం సమక్షంలో గంజాయి స్వాధీనం, సీజ్**
**గున్గల్ బస్టాప్ వద్ద పోలీసులచే పట్టుబడ్డ వ్యక్తులు**
**వివరాలు వెల్లడించిన సిఐ నందీశ్వర్ రెడ్డి**



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఓ ఇద్దరు వ్యక్తులు పోలీసులచే పట్టుబడ్డారు. శనివారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈ నెల 3న గుణగల్ బస్ స్టాప్ వద్ద పోలీసులు పహారా నిర్వహిస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా బ్యాక్ ప్యాక్స్ తో సంచరిస్తుండగా పోలీసులకు చిక్కారు. అనంతరం వారిని తనిఖీ చేయగా వారి వద్ద 8.400 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఒడిశా రాష్ట్రం మల్కాంగిరికి చెందిన బలరాం కోబాసి (21), ఉంగా పడియామి (21)ను నిందితులుగా గుర్తించినట్లు చెప్పారు. తాము ఉంటున్న ఆటవి ప్రాంతంలో గంజాయిని పండించి తద్వారా గంజాయిని హైదరాబాద్ కు చెందిన నీరజ్ కుమార్ కు రూ. 80 వేలకు విక్రయించేందుకు తెచ్చినట్లు విచారణలో ఒప్పుకున్నారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, బ్యాగులు, మొబైల్స్‌ను క్లూస్ టీం సమక్షంలో సీజ్ చేశారని తెలిపారు. ఎన్డిపిఎస్ చట్టం, 1985 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర ఇంద్రన్న

**ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి**
**-బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**
**శంషాబాద్, రాజేంద్రనగర్, నార్సింగిలో ఘనంగా ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు స్వర్గీయ మాజీ హెూంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. ఇంద్రారెడ్డి 71 వ జయంతిని పురస్కరించుకొని శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ డైరీ ఫార్మ్ చౌరస్తాలో, శంషాబాద్ మండలం పాలమాకులలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి పాల్గొని ఇంద్రారెడ్డి చిత్ర పడటానికి స్థానిక నాయకుల తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందన్నారు. పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ప్రజల కోసం తమ కుటుంబ తలుపులు తెరిచే ఉంటాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగి స్తామని స్పష్టం చేశారు. తుది శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన స్వర్గీయ ఇంద్రారెడ్డి ప్రజల మన సుల్లో ఎప్పటికీ అమరులే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పోరేటర్ అర్చన జయప్రకాష్, నాయకులు బుర్కుంట సతీష్, మురళీధర్ రెడ్డి, మోహన్ రావు, రాజశేఖర్ గౌడ్, శ్రీశైలం, సుభాష్ రెడ్డి, ధర్మా రెడ్డి, వెంకటేష్, ముక్రం ఖాన్, జహీరుద్దీన్, చిత్తారి, రాము యాదవ్, ముకేశ్, రాజశేఖర్ రెడ్డి, రమేష్ చారి, జీవన్ దాస్, శ్రీకాంత్ రెడ్డి, సూర్యం, దుర్గేష్, రఘు యాదవ్, రాజేష్ యాదవ్, లక్ష్మణ్, శ్రీవర్ధన్ రెడ్డి, పచ్చ శ్రీనివాస్, నయీమ్, జగదీష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట

**-పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్యంలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని బలమైన సమాజ నిర్మాణానికి దోహద పడుతుందన్న ఉద్దేశ్యంతో రెండు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్షగా నిలుస్తుందని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని సాయినగర్ ప్రాంతానికి చెందిన పాలడుగు వెంకటకృష్ణ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలుసుకుని పీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురాగా అయన వెంటనే వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని తక్షణమే స్పందించి సదరు వ్యక్తికి ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 8,80 వేల చెక్కును బండి రమేష్ వారి స్వగృహానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో చేరుకుని వారికి ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సహాయం పథకం గురించి తెలుసుకున్న బాలానగర్ డివిజన్ టిడిపి పార్టీ అధ్యక్షులు హరిచంద్ స్వయంగా కార్యక్రమానికి హాజరై ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలును కొనియాడారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అన్ని పార్టీల నాయకులు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి టిడిపి నాయకుడు చిలుకూరి హరిచంద్, వినాయక నగర్ అధ్యక్షుడు సిద్దేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మధుమోహన్, రామ్మోహన్ రావు, భరత్, ఆకుల నరేందర్, మహేందర్, రేణుక, సాయి భారతి స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.



## సాయి వాల్మీకి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి- కాలనీ అసోసియేషన్ నాయకులు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందించిన కాలనీవాసులు**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ సాయి వాల్మీకి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ గౌడ్ తో కలిసి శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన సాయి వాల్మీకి నగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం, తాగునీటి పైప్లైన్లు వేసి సమస్య లేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరామన్నారు. దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి వెంటనే బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు ఫోన్ చేసి కాలనీలో ఇంకా జరగవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు వేసి దిగిన తర్వాత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటికే దాదాపు 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో బండ్లగూడ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరీష్ గౌడ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, బాలాజీ, లోకేష్, రాజశేఖర్ గౌడ్, సూర్య ప్రకాష్, రాకేష్, అనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో "కమల్ లైఫ్ స్టైల్ హౌస్" ప్రారంభం..




**బంజారాహిల్స్,అక్టోబర్4(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లో కమల్ వాచ్ కో ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కమల్ లైఫ్ స్టైల్ హౌస్'ను బాలీవుడ్ స్టార్ మౌని రాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాల క్రితం చైర్మన్ చంద్‌మల్ తోట్ల స్థాపించిన కమల్ వాచ్ కో.. ఈ 60 ఏళ్ల కాలంలో విశ్వసనీయమైన సంస్థగా పేరుగాంచిందన్నారు. కమల్ లైఫ్ స్టైల్ హౌస్ ప్రారంభంతో ఈ వేదిక నగరానికి లగ్జరీ, స్టైల్ బ్రాండ్స్‌కు ప్రముఖ గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. ఈ స్టోర్ 50కి పైగా ప్రీమియం, ఫ్యాషన్ వాచ్ బ్రాండ్‌ల విభిన్నమైన సేకరణతో తన ప్రశస్తిని విస్తరిస్తుంది. అంతేకాకుండా క్యారట్‌లేన్ ద్వారా బంగారం, వెండి ఆభరణాలు, స్వరోవ్స్కీ ద్వారా ఆభరణాలు, డెకరేటీవ్ క్రిస్టల్స్, అంతర్జాతీయ హై-ఎండ్ పెర్ఫ్యూమ్‌ల క్యూరేటెడ్ సెలక్షన్‌ను ప్రదర్శిస్తుందన్నారు. ఈ నూతన కమల్ లైఫ్ స్టైల్ హౌస్ కస్టమర్‌లకు షాపింగ్‌ను మాత్రమే కాకుండా అద్భుతమైన ఇంటీరియర్ డిజైనింగ్, అందమైన ఇన్ హౌస్, విశాలమైన పార్కింగ్.. అన్నింటికీ మించి ఆత్మీయమైన ఆతిథ్యంతో మైమరపించే విలాసమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. వారసత్వ వైభవంతో పాటు అధునాతనత, ఆధునిక వైవిధ్యాన్ని ఒకే పైకప్పు క్రింద సమ్మిళితం చేస్తూ., కమల్ లైఫ్ స్టైల్ హౌస్ హైదరాబాద్‌లోని లైఫ్ స్టైల్ రిటైల్‌ను పునర్నిర్వచించటానికి సంసిద్ధంగా ఉందన్నారు.

## ఇంద్రారెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్ అక్టోబర్ 04(ప్రజా జ్యోతి)** దివంగత నేత మాజీ హెూంమంత్రి స్వర్గీయ పి. ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ యాదవ్, దేవేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 7నుండి12 వరకు ఎఫ్ఐపీ సిల్వర్ పాడెల్ టోర్నమెంట్

### - టోర్నమెంట్ కు ఆతిధ్యం ఇవ్వనున్న హైదరాబాద్

**సోమాజిగూడ, అక్టోబర్4(ప్రజాజ్యోతి) :** ఇండియన్ పాడెల్ ఫెడరేషన్ మొట్టమొదటి ఎఫ్ఐపీ సిల్వర్ హైదరాబాద్ టోర్నమెంట్‌ను నిర్వహించనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ పాడెల్ ఫెడరేషన్ టూర్ ఈవెంట్‌లో రూ.15,00,000 రికార్డు స్థాయి ప్రైజ్ పూల్ ఉందన్నారు. ఇది భారతదేశంలో పాడెల్ క్రీడ చరిత్రలోనే అత్యధికం. ఈ టోర్నమెంట్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో ప్రపంచ స్థాయి అంతర్జాతీయ స్టార్లు, అలాగే ప్రతిభావంతులు పాల్గొంటారన్నారు. అక్టోబర్ 7నుండి12 వరకు జరుగుతుందన్నారు. ఐపీఎఫ్ అధ్యక్షులు స్నేహ అబ్రహాం సెహగల్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అగ్రశ్రేణి అంతర్జాతీయ ఆటగాళ్లు, దేశ చరిత్రలోనే అత్యధిక నగదుతో కూడిన బహుమతితో, ఈ టోర్నమెంట్ ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోందన్నారు. రాధా టీఎంటీ చైర్మన్ సునీల్ సరాఫ్ మాట్లాడుతూ మొట్టమొదటి ఎఫ్ఐపీ సిల్వర్ టోర్నమెంట్‌కు రాధా టీఎంటీ స్పాన్సర్ చేస్తుందన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా అంతర్జాతీయ ఆటగాళ్ల నైపుణ్యం మన దేశ పాడెల్ క్రీడ భవిష్యత్తును కలుపుతుందన్నారు. భారతదేశంలో పాడెల్ క్రీడ అభివృద్ధికి బలమైన కార్పొరేట్ మద్దతును అందిస్తోంది. ఈ ఈవెంట్‌లో అంతర్జాతీయ ఉన్నత స్థాయి ఆటగాళ్లు పాల్గొంటారు. అలాగే, సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను ఎఫ్ఐపీ అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో లైవ్ స్ట్రీమ్ చేస్తారు. దీనితో పాటు జూమ్ టీవీ (జూమ్ టీవీ టైమ్స్ గ్రూప్ నెట్‌వర్క్) లో కూడా ప్రసారం అవుతుందన్నారు.

## మోడ్రన్ ఎలెగెన్స్ కు కొత్త ఫేసెస్ గా వేదంగ్ రైనా, ఖుషీ కపూర్

### - ఎంపిక చేసిన "ఆరో "



సోమాజిగూడ ,అక్టోబర్4(ప్రజాజ్యోతి) : 170 సంవత్సరాలకు పైగా వారసత్వం కలిగిన "ఆరో " ఇప్పుడు తమ బ్రాండ్ యొక్క మోడ్రన్ ఎలెగెన్స్ లుక్ కోసం బ్రాండ్ అంబాసిడర్లుగా వేదంగ్ రైనా మరియు ఖుషీ కపూర్‌లను ఎంపిక చేసినాట్లు నిర్వాహకులు పేరొన్నారు. ఈ అసోసియేషన్ గురించి యారో ఇండియా సిఈఓ ఆనంద్ అయ్యర్ మాట్లాడుతూ "ఆరో " ఎల్లప్పుడూ స్టైల్, విశ్వాసం మరియు లేటెస్ట్ ట్రెండ్ కు నిలయంగా ఉంటుందన్నారు. వేదంగ్ మరియు ఖుషి నేటి యువ నటులు నేటి భారతదేశ యువతకు ప్రతినిధులుగా కన్పిస్తారన్నారు. మన సంప్రదాయాలను పాటిస్తూనే ఆధునికతను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటారన్నారు. వారి వ్యక్తిత్వం, స్టైల్ మరియు ఇన్నోవేషన్.. ఆధునిక యువత మన సంప్రదాయాలను, అలాగే లేటెస్ట్ ట్రెండ్ ను కచ్చితంగా ఫాలో అవ్వాలనే మా ఆలోచనలకు అనుగుణంగా ఉంటాయి అని అన్నారు. ఈ సహకారంలో భాగంగా, వేదాంగ్ మరియు ఖుషి "ఆరో " యొక్క రాబోయే "టైలర్డ్ ఫర్ ది గుడ్ లైఫ్"లో కనిపించనున్నారు. ఇది న్యూయార్క్ సెట్టింగ్ లో ప్రదర్శించబడుతుందన్నారు.

### రాష్ట్ర నూతన డిజిపి బత్తుల శివధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు



**మహేశ్వరం , అక్టోబర్ 04,(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లోని లక్డి కా పూల్ డీజీపీ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బత్తుల శివధర్ రెడ్డి నిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మూసి పరివాహక ప్రాంత ప్రజల ప్రభుత్వం ఉండాలి

**-జలమండలి,రెవెన్యూ అధికారులు**

**జంట జలాశయాలకు మరోసారి వరద**

**హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల**

**గండిపేట జలాశయం నుండి 6 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల**

**జలాశయానికి 500 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో 2028 క్యూసెక్కులు**

**హిమాయత్ సాగర్ జలాశయం నుండి 2 గేట్లు,3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదలజలాశయానికి 400 క్యూసెక్కులు ఇన్ఫ్లో రాగా, అవుట్ ఫ్లో 2000 క్యూసెక్కులు**







**రాజేంద్రనగర్, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంత ప్రజల ప్రభుత్వం ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.గండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 పీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789.40కి చేరింది దీంతో గండిపేట జలాశయం 6 గేట్లను, 3 ఫీట్ల మీద పైకి ఎత్తి 2028 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763 ఫీట్లు, దీంతో జలమండలి అధికారులు 2 గేట్లను, 3 పీట్ల మీద పైకి ఎత్తి 2000 క్యూసెక్కుల నీటిని మూసి లోకి విడుదల చేశారు. దీంతో మూసి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ వరద పెరిగే ప్రమాదం ఉన్నందున జలమండలి గేట్లను మరింత తెరిచే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.

## కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

### - యూనిక్యూ ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ షాబాద్




**షాబాద్ అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండల కేంద్రంలోని యూనిక్యూ ఇన్ఫోటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధృవపత్రాలు (సర్టిఫికెట్లు) శనివారం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జానంపేట శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ... గత 14 సంవత్సరములుగా షాబాద్ మండల కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు, ఇక్కడ కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమైందని, ప్రతి రంగంలోనూ కంప్యూటర్ వాడకాన్ని మౌలిక అవసరంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో ఉద్యోగాలు పొందేందుకు, స్వయం ఉపాధి సాధించేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం అత్యవసరమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో కంప్యూటర్ నైపుణ్యాలున్నవారికి మాత్రమే ప్రాధాన్యత ఉంది. అందుకే యువత తప్పనిసరిగా ఈ విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఇది కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ సాధించాల్సిన నైపుణ్యం, అని ఆయన తెలిపారు. ఇనిస్టిట్యూట్ ద్వారా అందిస్తున్న సర్టిఫైడ్ కోర్సులు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల యువత ఈ కోర్సులను వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శిక్షణ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**షాబాద్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలంలోని బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నా రు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బొబ్బిలిగామగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగరి విజయలక్ష్మి, బేగరి అనిల్, ఆవుల అంజయ్య, పర్వేద సత్తయ్య బేగరి భరత్, బైండ్ల కృష్ణ, వినయ్ కుమార్ రెడ్డి, బేగరి పెద్ద అనిల్, జోగు ప్రవీణ్ తోపాటు మరి కొంతమంది గులాబీ గూటికి చేరారు. అవినాష్ రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికలు ఏవైనా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని చెప్పారు. స్థానిక సంస్థలలో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు సుధాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

### ఘనంగా స్వర్గీయ ఇంద్రారెడ్డి 71వ జయంతి వేడుకలు



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** స్వర్గీయ మాజీ హోం శాఖ మంత్రి ఇంద్రారెడ్డి జిల్లాలో ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు చేసి రాజకీయంగా మహా నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి హోం శాఖ మంత్రిగా కొనసాగారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు స్వర్గీయ మాజీ హోం శాఖ మంత్రి ఇంద్రారెడ్డి 71వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి ఇతరులు మాట్లాడారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి విద్యార్థి దశ నుండే ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల పక్షాన పోరాటాలు చేసిన గొప్ప నాయకుడు ఇంద్రా రెడ్డి అన్నారు. మంచి నాయకుడిగా పేరుతెచ్చుకున్న గొప్ప నాయకుడు ఇంద్రారెడ్డి అని జిల్లాకు ఇంద్రారెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష, జిల్లా నాయకుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, జిల్లా నాయకుడు కరుణాకర్ రెడ్డి, వెదిరె రమణ రెడ్డి, మాధగోని జంగయ్యగౌడ్, గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ముక్కుపుడక రూ.67,116లకు కైవసం



**యాచారం, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మేడిపల్లిలో దసరా పండుగ ఉత్సవాల నేపథ్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గా మాత తొమ్మిది రోజులపాటు ప్రజలు, భక్తులచే అమ్మవారు విశేషంగా పూజ లు గైకొంది. పూజల అందుకున్న దుర్గాదేవికి అలంకరించిన పట్టుచీర, ముక్కుపుడక, అమ్మవారి కలశం, అమ్మవారి లడ్డు, గల్ల పెట్టెను నిర్వాహకులు వేలం వేశారు.అమ్మవారి పట్టుచీర రూ. 66,666లకు లిక్కి వంశీధర్ రెడ్డి కైవసం చేసుక ోగా ముక్కుపుడక రూ. 67,116లకు బొగ్గుల శ్రీకాంత్ రెడ్డి, అమ్మవారి కలశం రూ. 67 వేలకు లిక్కి కొండల్ రెడ్డి, అమ్మవారి లడ్డు రూ. 44,444 రెయిన్బో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, అమ్మవారి గల్లపెట్టె రూ. 37 వేలకు గజ్జ నరసింహ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారందరినీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు



**మహేశ్వరం, సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి)** బంజారాహిల్స్ లో మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు అసెంబ్లీ వ్యవహారాల మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### నాగిరెడ్డి గూడ గ్రామంలో అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర దుర్గామాత దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలి





**మొయిలాబాద్: అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండల పరిధిలోనినాగిరెడ్డి గూడలో గ్రామంలో శుక్రవారం సాయంత్రం అంగారంగా వైభవంగా దుర్గామాత శోభయాత్ర జై భవాని యూత్ ఆధ్వర్యంలో శోభయాత్ర కన్నుల పండుగ గా జరిగింది, పవిత్రమైన దుర్గామాత అమ్మవారి నవరాత్రుల పూజల ఒదుకున్న చీరలను మహిళలు వేలం పాటలో దక్కించుకున్నారు, పిల్లలు ఆటపాటలతో, మహిళా బతుకమ్మ ఆటలతో కన్నుల పండుగగా శోభయాత్ర జరిగింది,గ్రామ పెద్దలు, యూవకులు, మహిళలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది,

### దసరా పర్వదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు.



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, మహిళలు పలువురు దసరా పర్వదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## జడ్పీ చైర్మన్  బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

**- వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు**



**వికారాబాద్ ప్రతినిధి అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జెడ్పీ చైర్మన్ పదవి బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, రోహిత్ రెడ్డిలు తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా  బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో కలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు  ఒకరికొకరు జమ్మి పెట్టుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయాలు తో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా... మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని త్వరలో కలుస్తామని తెలిపారు.

## డిస్ట్రిక్ట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేయంఆర్





**పరిగి, అక్టోబర్ 04 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న డిస్టిక్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, తాండూరు మాజీ పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో యువత రాణించాలని కోరుతూ క్రికెట్ లో మన రాష్ట్రం నుండి చాలా క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారని అన్నారు. తమ హయాంలో క్రీడలకు ప్రోత్సాహించామని అన్నారు. అదేవిధంగా శనివారం జరిగిన మొదటి క్రికెట్ మ్యాచ్ కల్ కత్తా నైట్ రైడర్స్, సన్ రైజర్ హైదరాబాద్ మధ్య జరిగింది. ఇందులో సన్ రైజర్ పై కల్ కత్తా నైట్ రైడర్స్ గెలుపొందింది.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి):** జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం  జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు ఎవ్వరు కూడ రావద్దని తెలిపారు.

# జంట నగరాల ప్రజలకు దుర్గామాత కటాక్షం ఉండాలి

**-జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.**






**సికింద్రాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)** దుర్గామాత నవరాత్రులు పురస్కరించ ుకొని న్యూబోయినపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రతిష్టించిన దుర్గామాతను శనివారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పోలీస్ స్టేషన్ సమీపంలో రాగీరు టింకు గౌడ్ ఆధ్వర్యంలో గత16సంవత్సరాలుగా క్రమం తప్పకుండా దుర్గామాతను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తుండడం అభినందనీయమని పేర్కొన్నార ు.నవం ాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ, అదేవిధంగా భక్తులకు ప్రతిరోజు ప్రత్యేక ప్రసాదాలు అందిస్తున్న ఆయనకు,ఆయన కుటుంబ సభ్యులకు,స్థానిక జాగృతి నాయకులకు,కార్యకర్తలకు అమ్మవారి కటాక్షం కలగాలని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా జంట నగరాల ప్రజలు అందరికీ అమ్మవారి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ సంవత్సరం బోయిన పల్లిలోని అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఆమె వెంట పలువురు జాగృతి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# ఘనంగా ఇంద్ర రెడ్డి జయంతి వేడుకలు

**-విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు**



తాండూరు అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :- ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి  జయంతిని పురస్కరించుకొని  పలువురు అభిమానులు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలోని ఆయన విగ్రహానికి స్థానిక యువ నాయకుడు గొటిగా రాజశేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిది మంచి హృదయం కలిగిన నేత ఇంద్ర రెడ్డి అని చెప్పారు. తెలంగాణ టైగర్ గా పేరు సంపాదించిన ఆయన మన మధ్య లేకపోవడం బాధాకర మన్నారు. తాండూర్ నియోజకవర్గ ప్రజలతోపాటు చేవెళ్ళ నియోజకవర్గ ప్రజలలో స్థిర స్థాయిగా స్థానం సంపాదించుకున్న మహానేత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు, అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వద్ద డ్రైనేజీ లీక్ !

**-సంబంధిత అధికారులు  చర్యలు తీసుకోవాలి**

**-బిజెపి నాయకుల విన్నపం**



**తాండూరు అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల  పీపీ యూనిట్ వద్ద డ్రైనేజ్ వ్యవస్థ లీక్ కావడంతో  కాళీగా ఉన్న ప్రాంగణంలోకి  డ్రైనేజీ  నీళ్ళు వెళ్లి  బయటికి రావడం మూలంగా కళాశాల విద్యార్థులతో పాటు రోగులకు బాటసారులకు  దుర్గంధ పూరిత మైన వాసన వెదజల్లడంతో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.  శుభ్రత లోపించి  గత 15 రోజుల కిందనే ఆసుపత్రి సూపరిండెంట్ కు ఫిర్యాదు చేశామని బిజెపి తాండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో  మెమోరాండం ఇవ్వడం జరిగిందని చెప్పారు.  నర్సింగ్ కళాశాల సిబ్బంది  విద్యార్థుల  పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని గుర్తు చేశారు. ఇట్టి విషయాన్ని  నిర్లక్ష్యం చేయకుండా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.  ఇట్టి కార్యక్రమం తాండూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం, ఉపాధ్యక్షుడు ప్రహ్లాద్, జాదవ్, కమిటీ సభ్యులు చాకలి బిచ్చప్ప, రాములు, సాయిలు, బబ్లు తదితరులు ఉన్నారు.

## సంగెం కలాన్ లో రెండు వర్గాల ఘర్షణ

**-11 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**

**తాండూరు అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో  శుక్రవారం రోజు రాత్రి సుమారు 7 గంటల సమయంలో గ్రామానికి చెందిన కొందరు  రెండు గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడడంతో కొందరికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. రెండు వర్గాలకు చెందిన ఇరువురు ఒకరిపై ఒకరు కరణ్ కోట్ పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు. దీంతో స్పందించిన పోలీసులు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టేందుకు  శనివారం రోజు గ్రామానికి వెళ్లి పలువురు గ్రామ ప్రజల మధ్య విచారణ చేపట్టినట్లు చెప్పారు. రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో కొంతమంది వ్యక్తుల తలలకు  రక్తపు గాయాల య్యాయని చెప్పారు. రెండు వర్గాలకు చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో  11 మంది ని గుర్తించి అట్టి వ్యక్తులపై ఎస్సి ఎస్, ఎస్టీ ఎస్, పిఓఎ చట్టం 2015 ప్రకారం  కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

